డిమ్‌గా వెలుగుతోంది బెడ్‌లాంపు. పల్చటి వెలుగు చీకటితో పెనవేసుకుని గదిలో మత్తుగా జోగుతోంది.

"డార్లింగ్!"

నిద్రలోకి జారబోతున్న ఆమె ఉలిక్కిపడుతూ కళ్లు తెరిచింది.

"ఊఁ...." బద్ధకంగా మూలిగింది.

"నిద్ర పోతున్నావా ?"

"లేదు, ఇప్పుడే పట్టబోతుంది."

"ఇటు రారాదూ...."

"ఎందుకు?"

"...రమ్మంటుంటే —"

అర్థమయిందామెకు.


# బాబడి అంతర్యం

## కంఠంనేని రాధకృష్ణమూర్తి

"ఎప్పుడూ అదే రంది !" అన్నది బద్ధకంగా, "నీకు నిద్ర రంది కదూ!?"

"బాబు నిద్ర లేస్తాడేమోనండీ, నా మీద చెయ్యేసి మరీ పండుకున్నాడు. చెయ్యి తీసే...."

ఉసూరుమన్నాడతను. పగలల్లా ఆఫీసు. వచ్చిచేకి సెలవు రోజులొచ్చాయంటే పిల్లవాడికి కూడా అప్పుడే సెలవులుంటాయి. భార్యతో వంటరితనం చిక్కేది ఏ రాత్రి సమయానో. అదీ వాడు గాఢ నిద్రలోకి జారుకున్నాడనిపించాక. వాడు పుట్టక ముందు ఎంత స్వేచ్ఛ, ఎంత విచ్చలవిడితనం తమ మధ్య !! వాడు పుట్టాక తమ మధ్య సరసానికి శృంగారానికి కరువొచ్చిపడింది. వాడికి ... వస్తున్న కొద్దీ మరీ! పెద్ద వాళ్ళ సరసాల... గాలూ పిల్లల కంటపడటం వల్ల ... జరిగే అవకాశాలెక్కువని భావిస్తాడతను. ... కని పిల్లవాడు పెరుగుతున్న కొద్దీ ... వాడి సమక్షంలో రిజర్వ్‌డ్‌నెస్‌ని మేన్టేన్ చేయటం అలవాటు చేసుకున్నాడు. కనీ... ఏ సెలవలకయినా పిల్లవాణ్ణి వాళ్ళ అమ్మగారి ..., మరెక్కడికో పంపుదామనుకున్నాగాని ...తో వాడికి తగని అనుబంధం. పోతే ఇద్దరూ ...వా




లంటాడు. ఇంకెక్కడి వంటరితనమూ, ఇం...డి శృంగారమూ!?

కొద్దిపాటి చికాకు కలిగిందతనికి.

"రా డాళింగ్..." చిరాకును అణిచి పెట్టుకుంటూ గోముగా అన్నాడు. "వాడి ...ల్ని మెల్లగా తప్పించుకుని రా—"


"ఏమోనబ్బా..." విసుగు నటించిందామె.

ఇష్టంలేక కాదు.

లేచి ఆమె, ఉన్న బెడ్‌లాంపును కాస్తా తీసేసి చీకట్లో వెతుక్కుంటూ వచ్చి అతణ్ణి చేరుకుంది.

అవతల పిల్లవాడున్నాడు, ని... ...న్ని పాటించాలి, కేరింతలు బయటికి రానీయ...డదు, రహస్యంగా-గుసగుసగా. ఊపిరుల్లో ...త-స్వాధీంలో లేని సహజస్వరాలు అసంకల్పి...గా,

○ ○ ○ ○




ఉలిక్కిపడుతూ కళ్ళు తెరిచాడు కుర్రవాడు. అంతా చీకటి. అవతల మంచంమీద ఏదో చప్పుడు అమ్మ ఎందుకు ఎగశ్వాస పీలుస్తోంది.

కుర్రవాడి పిడికిళ్ళు బిగుసుకున్నాయి. నాన్న మళ్ళీ అమ్మనేదో చేస్తున్నాడు. ఇగ్గాతనకు మెలకువ వచ్చినప్పుడల్లా గమనిస్తున్నాడు. అమ్మ నాన్న మంచంమీద ఉంటటం! ఎందుకు? పగలెప్పుడూ నాన్న కూర్చున్న మంచం ఎదన్నా కూర్చోదామె. అట్లాంటిది....నాన్న ఏదో స్తున్నాడామెను. కళ్ళు చికిలించుకుని చూడటానికి ప్రయత్నించాడు కుర్రవాడు. చీకట్లో సరిగ్గా తెలియటంలేదు గాని, ఇద్దరూ ఒకళ్ళనొకళ్ళు నెట్టుకుంటున్నట్లు అస్పష్టంగా, రేఖామాత్రంగా కనిపిస్తోంది. కొట్టుకుంటున్నారా?! తను నిద్ర పోయినాక నాన్న అమ్మను మంచం మీదకు పిలుస్తాడు గావును. ఎందుకు?! తనపక్కన పడుకున్న అమ్మను పిలవ వలసిన అవసరం ఏమిటాయనకు? ఇంకెందుకు ఇట్లా బాధించటానికే....ఏం చేస్తున్నాడు? గుద్దుతున్నాడా గొంతునొక్కుతున్నాడా?!

చటుక్కున పెద్ద కదలిక.

ఊపిరి బిగపట్టాడు కుర్రవాడు. అమ్మ గొంతులోంచి ఏదోకేక చిన్నగా—

పాపం, అమ్మ బాధ పడుతోంది. ఊపిరి అందటం లేదామెకు....

కుర్రవాడి గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి.

కొద్ది క్షణాల తర్వాత బెడ్‌లాంప్ వెలిగింది. తల్లి అతని వద్దను వచ్చి అటువేపుకు తిరిగి పడుకుంది. త్వరలోనే నిద్రపోయిందామె.

కుర్రవాడి మెదడు వేడెక్కసాగింది. ఆలోచనల్లో గజిబిజి—

సామాన్యంగా అమ్మ తనమీద చేయివేసి పండుకుంటుంది. అట్లాంటిది అటుతిరిగి పండుకుందంటే నాన్న ఎంత బాధ పెట్టబట్టో—

అమ్మ-బంగారంలాంటి అమ్మ-దేవతలాంటిది అమ్మ-

తను బడికి పోతూంటే బుగ్గమీద ముద్దుపెట్టుకొని 'టాటా' చెప్పే అమ్మ—

బడినుంచి రాగానే తనను కావిలించుకుని. మళ్ళీ ముద్దు పెట్టుకొని, బోర్న్‌విటా కాచిఇచ్చి కుశల ప్రశ్నలడిగే అమ్మ-

తనకు ఏపాటి జ్వరం వచ్చినా తల్లడిల్లిపోతూ రాత్రింబవళ్ళు తన పక్కన కూర్చునే అమ్మ—

అట్లాంటి అమ్మను, నాన్న-రాక్షసుడు-బాధిస్తున్నాడు-తను నిద్ర పోయాక-చీకట్లో-

అమ్మను తను రక్షించాలి! ఆమెను బాధలు లేకుండా చేయాలి!!

కథల్లోని రాజకుమార్తె అమ్మ-ఆమెను చెరబట్టే దుర్మార్గుడైన మాంత్రికుడు నాన్న-

లేచి మెల్లగా మంచం దిగాడు కుర్రవాడు.

తల్లి దండ్రులిద్దరూ గాఢంగా నిద్ర పోతున్నారు. పక్క మంచం మీద తండ్రి వెల్లకిలా. తనున్న మంచం మీద తల్లి అటు తిరిగి-

గది మూలకు నడిచాడు కుర్రవాడు. రెండు రోజుల క్రితమనగా బీరువా క్రింద దాచి వుంచిన చాకును చేతిలోకి తీసుకున్నాడు. పదునైన చాకు అది. వంట గదిలోంచి తీసి దాచాడు దాన్నక్కడ. ఈ రెండ్రోజులూ రాత్రులు మెలకువ రాకపోవటంతో కుదరలేదు.

పిడికిట్లో దాని పిడిని గట్టిగా బిగించి పట్టుకొని చప్పుడు కాకుండా తండ్రి మంచం వద్దకు నడిచాడు.

వెల్లకిలా పండుకుని కొద్దిగా నోరు తెరిచి గురక పెడుతున్నాడు తండ్రి. ఫేషన్ కోసమని ఆయన పెంచుకున్న కోరమీసాలు, ఆ గురక, అదంతా కుర్రవాడికి తను పిల్లలపుస్తకాల్లో చూసిన నిద్రపోతున్న రాక్షసుడి బొమ్మను గుర్తుకు తెప్పించాయి.

కుర్రవాడికి గుండెలు వేగంగా, మరింత వేగంగా కొట్టుకోసాగాయి.

చేతిలో చాకుని మరింత బిగించి పట్టుకుని తండ్రి గొంతుకు సూటిగా చేతిని పైకి లేపాడు.

"అమ్మా! నిన్నిక బాధించే వాళ్లెవరూ వుండరమ్మా!" ఆ సమయాన అతని మనస్సులోని భావాలు – "నిన్ను రక్షిస్తానమ్మా. ఈ రాక్షసుణ్ణి చంపేస్తున్నాను!!!"

వణకుతున్న ఆ లేత చెయ్యి తిన్నగా తండ్రి గొంతు మీదికి దూసుకొచ్చింది. చాలాసూటిగా— గురి తప్పలేదు...

○ ○ ○ ○ ○ ○

సన్నటి ఆర్తనాదంతో పాటు తన మంచాన్ని ఎవరో గట్టిగా కుదిపినట్లు అనిపించటంతో గాఢ నిద్రలోంచి ఉలిక్కిపడుతూ కళ్ళు తెరిచిందామె.

పక్క మంచం మీది దృశ్యం చూడగానే చటుక్కున లేచి కూర్చుంది. వణుకుతున్న కాళ్ళతో మంచం దిగి లైటువేసింది.

కాళ్ళు, చేతులూ కొట్టుకుంటూ గిలగిలలాడుతున్నాడు భర్త. అతని గొంతులోంచి నెత్తురు చిమ్ముతోంది.

మంచం పక్కనే పిల్లవాడు బిత్తర పోతూ నిల్చున్నాడు.

"ఏమిటిరా నాన్నా, ఏమయింది?"

"నేనే పొడిచానమ్మా!"

"ఎందుకురా అప్రాచ్యుడా, ఎందుకు?"

తృళ్ళిపడ్డాడు కుర్రవాడు. చప్పున యువతలికి వచ్చి తల్లిని వాటేసుకుని బావురుమన్నాడు. వెక్కుతూ వెక్కుతూ యిలా అన్నాడు :

"నేను నిద్రపోయాక నాన్న నిన్ను రోజూ మంచం మీదికి పిల్చి- బాధ పెడుతుంటాడు కదూ. నీకు బాధ లేకుండా చేసానమ్మా...."

కుర్రవాడు చెప్పింది ఆమె కెంత వరకు అర్థమయిందో తెలియదు, గబాల్న వాణ్ణి తన నుండి అవతలకు లాగి ఈడ్చి చెంపమీద చరిచింది. ఆ వెంటనే భర్త వద్దకు పరిగెత్తుకు వెళ్ళి చలనం ఆగిపోతున్న ఆ శరీరం మీదపడి పెద్దగా రోదించసాగింది.

తల్లి తన నెందుకు కొట్టిందో, పైగా ఆమెను రోజూ అంతగా బాధపెట్టే ఆ మనిషి చనిపోతున్నందుకు సంతోషించాల్సింది పోయి అమె అలా ఎందుకు ఏడుస్తోందో అర్థం కాక స్వంత ఏడుపును గొంతులో కుక్కుకుంటూ గోడనానుకుని నిలబడి బిత్తరపోయి చూడసాగాడు ఎనిమిదేళ్ళ ఆ కుర్రవాడు ✱